# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 133 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 03 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 133 03-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




### ప్రభుత్వ విద్య బలోపేతం కోసం
### ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉంది

2 లో..



## ఎనిమిది రోజుల్లో ఐదు దేశాల్లో పర్యటించనున్న మోడీ

న్యూఢిల్లీ జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నేడు ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్‌తోపాటు నమీబియా దేశాల్లో ప్రధాని పర్యటించనున్నారు. మోడీ పర్యటన జూలై 2-9 వరకు కొనసాగనుంది. బ్రెజిల్‌లో జూలై 6-7 తేదీల్లో బ్రిక్స్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మోడీ పాల్గొననున్నారు. బ్రిక్స్ సమావేశానికి ముందే మోడీ ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా దేశాల్లో పర్యటించనున్నారు. కాగా, ప్రధాని మొదటగా ఘనాలో పర్యటించనున్నారు. జూలై 2-3 తేదీల పర్యటనలో భాగంగా ఆయన ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామాని మహామాతో కలిసి ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఘనా తర్వాత ఆయన ట్రినిడాడ్, టొబాగోకు వెళ్లనున్నారు. అక్కడ ట్రినిడాడ్ ప్రధాని కమలా ప్రసాద్ బిస్సేస్సార్ ఆతిథ్యం

- తరువాయి 2లో..

# ఏడాదిగా ఇదే మా పాలసీ

- కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన
- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు
- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు
- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి



కుప్పం, జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి

- తరువాయి 2లో..



## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలలు జైలు శిక్ష

బంగ్లాదేశ్ జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

డాకా , బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాకు ఆ దేశ న్యాయస్థానం బిగ్ షాక్ ఇచ్చింది. కోర్టు ధిక్కార కేసులో ఆరు నెలల జైలు శిక్ష విధించిందని అక్కడి స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఈ తీర్పును ప్రకటించినట్లు ఢాకాకు చెందిన పలు మీడియా సంస్థలు వార్తలు వెలువరించాయి. ఇక, అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్-1 చైర్మన్ జస్టిస్ ఎం.డి. గోలం మోర్తుజా మొజుందర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్షను ఖరారు చేసింది. అలాగే, గైబంధ జిల్లా గోవిందగంజ్‌కు చెందిన షకీల్ అకాండ్ బుల్బుల్‌కు రెండు నెలల జైలు శిక్ష విధించింది. బుల్బుల్ ఢాకాకు చెందిన రాజకీయవేత్తగా, అధికార అవామీ

- తరువాయి 2లో..

## పవన్ కళ్యాణ్‌పై క్రిమినల్ కేసు

### కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు..!!

అమరావతి జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జూన్ 22వ తేదీన తమిళనాడులోని మదురైలో నిర్వహించిన మురుగన్ భక్తుల కాన్ఫరెన్స్ మీటింగులో మత విద్వేషాలు రేకెత్తించేలా ప్రసంగించారని పవన్



- తరువాయి 2లో..

## ప్రమాదానికి కారణం రియాక్టర్ పేలుడు కాదు

### స్పష్టం చేసిన సిగాచీ యాజమాన్యం..

- దర్యాప్తు కొనసాగుతున్నదని వివరణ
- ప్రభుత్వ విచారణ నివేదిక కోసం ఎదురుచూస్తామన్న సిగాచీ
- 3 నెలల వరకూ ప్లాంట్‌లో కార్యకలాపాలు నిలిపిత
- మొత్తం 40 మంది చనిపోయారు..
- మృతుల కుంటుంబాలకు ఒక్కొక్కరికి రూ .కోటి
- గాయపడిన వారికి సైతం రూ.10 లక్షల నుంచి కోటి వరకు సాయం
- గాయపడినవారికి పూర్తి వైద్యమందిస్తామని ప్రకటన
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటన

- మిగతా 2 లో..



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెల పని చేయండి

- వైద్యులకు సీఎం విజ్ఞప్తి!
- ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తాం
- కొత్తగా అందుబాటులోకి 25 ప్రభుత్వ హాస్పిటల్స్
- వైద్య, ఆరోగ్య రంగానికి భారీగా బడ్జెట్ నిధులు
- హైదరాబాద్ ను మెడికల్ హబ్ గా మారుస్తాం

హైదరాబాద్ జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హైదరాబాద్ - ఏడాదిలో ఏదో ఒక్క నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయాలని వైద్యులకు సీఎం


2 లో..



## గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట : పవన్ కళ్యాణ్

అమరావతి జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వెలగపూడి - రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.






## జైలు నుంచి వైసిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విడుదల

విజయవాడ, జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడ - గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి జైలు నుంచి నేటి మధ్యాహ్నం విడుదలయ్యారు. వివిద కేసులలో ఆరెస్ట్ అయిన అయనకు బెయిల్ లభించడంతో విడుదలకు మార్గం సుగమం అయింది. ఆయనపై నమోదైన నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి, బెయిల్‌ను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను నేడు విచారించిన సుప్రీంకోర్టు దానిని


- తరువాయి 2లో..

## తుంగభద్ర నాలుగు గేట్లు ఎత్తివేత



కర్నూలు జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల మూలంగా తుంగభద్ర జలాశయం నిండుకుంటుంది. దీంతో జలాశయం చెందిన నాలుగు గేట్ గేట్లను పైకెత్తి 10,400 క్యూసెక్కుల నీటిని దిగువ నదిలోకి వదులుతున్నారు. ఇదే సమయంలో ఎగువ ప్రాంతం నుంచి తుంగభద్ర నది లోకి 32767 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. తుంగభద్ర జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1625 అడుగులకు చేరుకుంది. 105 టీఎంసీలకు కాను, 77, 144 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇక జలాశయంకు 32,762 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో ఉంది. కాగా ఈ ఏడాది తుంగభద్ర గేట్ల మరమ్మత్తుల నేపథ్యంలో పూర్తిస్థాయిలో నీటి నిల్వలు చేసేందుకు అవకాశం లేకుండాపోయింది. ఈ క్రమంలో నిపుణుల సూచన (%జుఇజూవతీ ఖఎజఅఎవ%) మేరకు ప్రస్తుతం జలాశయంలో 80టీఎంసీల నీటిని నిలువ చేయాలనే తలంపుతో ఉన్నారు. దీంతో ఎగువ తుంగ, భద్ర నుంచి వరద నీరు జలాశయంకు చేరుకుంటుంది. దీంతో కనిష్ట స్థాయిలో నీటి నిలువలు చేసుకుని వచ్చిన నీటిని వచ్చినట్లుగా.. దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయంకు చెందిన నాలుగు గేట్లను రెండు అడుగులు ఎత్తి సుమారు 10,400 క్యూసెక్కుల నీరు దిగివక వదులుతుండడం గమనార్హం.



## గోదావరిలో పెరుగుతున్న నీటి మట్టం

### పాపికొండల విహారయాత్రలు నిలిపివేత

అమరావతి జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అల్లూరి జిల్లాలోని దేవీపట్నం నుంచి పాపికొండల విహారయాత్రను జలవనరుల శాఖ నేటి నుంచి తాత్కాలికంగా నిలిపివేసింది. వర్షంతో పాటు గోదావరిలో నీటిమట్టం పెరుగుతున్న కారణంగా అధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు దేవీపట్నం మండలం దండంగి, డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై గోదావరి వరద ప్రవాహం పెరిగింది. దీంతో గండి పోచమ్మ ఆలయం వైపునకు రాకపోకలు నిలిచిపోయాయి.ట్నం నుంచి పాపికొండల విహారయాత్రను జలవనరుల శాఖ నేటి నుంచి

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## పారిశ్రామిక విషాదం

నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు%ొ%. బూడిద కుప్పలుగా మారడం, డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి.. ఇది ఏమాత్రం క్షంతవ్యం కాదు. నయా ఉదారవాద విధానాలను అమలు చేస్తూ.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఈజ్ ఆఫ్ ఎర్నింగ్ మనీ.. ఈజ్ ఆఫ్ ఇన్వెటింగ్ కార్పొరేట్ అంటూ కార్మికుల భద్రతను గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది.

హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా చెవికెక్కించుకోవాలి. యాజమాన్యాలు అత్యాశతో.. రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడంతోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రత పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తున్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని, యాజమాన్యాల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన కేంద్రంలోని మోడీ సర్కారే ఈ ఘోరాలకు ప్రధాన ముద్దాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని%ొ% ఈజ్ ఆఫ్ డూయింగ్ సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే విశాఖ, జగ్గయ్యపేట తదితర ప్రాంతాల్లో వంద పడకల బర్న్స్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమంతటతాము ఈ చర్యలు చేపట్టవు కనుక ఐక్య ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవాలి.

# ప్రమాదానికి కారణం రియాక్టర్ పేలుడు కాదు

హైదరాబాద్ జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) పటాన్ చెరు .. పాశమైలారంలోని సిగాచీ ఫార్మా పరిశ్రమ ప్రమాదంపై తొలిసారిగా ఆ సంస్థ పెదవి విప్పింది.. ఈ ప్రమాదం రియాక్టర్ పేలుడు వల్ల జరగలేదంటూ సీగాచీ తరఫున కెంపెనీ సెక్రటరీ వివేక్? కుమార్ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు.. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని, త్వరలోనే కారణాలు తెలుస్తాయని ఆయన వెల్లడించారు. ఇక ఈ ప్రమాదంలో మొత్తం 40 మంది మృతి చెందినట్టు తెలిపారు. 33మంది గాయపడ్డారని పేర్కొన్నారు.. గాయపడిన వారికి చికిత్స కొనసాగుతున్నదని చెప్పారు. మృతదేహాల గుర్తింపు కార్యక్రమం జరుగుతున్నదని, అయిన తర్వాత వాటిని సంబంధిత బంధువులకు అందజేస్తామని తెలిపారు.. ఇక మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి రూ.1కోటి పరిహారం ఇస్తామని అధికారికంగా ప్రకటించారు.. గాయపడిన వారికి సైతం రూ.10 లక్షల నుంచి కోటి రూపాయిల వరకు ఆర్థికసాయం చేస్తామన్నారు.. అలాగే గాయపడిన వారందరూ కోలుకుని ఇంటికి తిరిగి వెళ్లే వరకు అన్ని వైద్య ఖర్చులు కంపెనీ భరిస్తుందన్నారు.. బాధిత కుటుంబాలకు కంపెనీ సంపూర్ణంగా అండగా ఉంటుందని చెప్పారు.

**మూడు నెలలు కంపెనీ మూత**

ఈ ప్రమాద నేపథ్యంలో మూడు నెలల పాటు ఫ్యాక్టరీ కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు వివేక్ కుమార్ తెలిపారు.. ఇదే విషయాన్ని స్టాక్ మార్కెట్ కు లేఖ కూడా రాసినట్లు వెల్లడించారు.

# ప్రభుత్వ విద్య బలోపేతం కోసం

# ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉంది

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం
- ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిపెడతాం

ఉండవల్లి నివాసంలో 'షైనింగ్ టీచర్' ను ఘనంగా సత్కరించిన మంత్రి లోకేష్

విద్యార్థిగా మారి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సలహాలు, సూచనలు స్వీకరణ



ఉండవల్లిః ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉంది, విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం, ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృషిసారిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం మారుమూల గిరిజన గ్రామం జేఎం తండాలోని ప్రభుత్వ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో వృత్తిపట్ల అంకింతభావం చూపి అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయురాలు శ్రీమతి ఎం.కల్యాణి కుమారిని కుటుంబంతో సహా ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి నారా లోకేష్ 'షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించారు.

**విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు**

2017లో జేఎం తండా మండల పరిషత్ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు కల్యాణి తన అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులందరికీ ఆమె ఆదర్శంగా నిలిచారు. తాను బాధ్యతలు చేపట్టేనాటికి పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు కేవలం 14 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా అందులో ఇద్దరు మాత్రమే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేవారు. ఒకానొక దశలో పాఠశాలను మూసివేయాలని భావించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత నిధులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు పాఠశాలలో మౌలికసదుపాయాల కల్పనకు కృషిచేశారు. తన పనితీరుతో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించారు. దీంతో 2020-21 విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య 53 కి పెరిగింది. పొరుగు గ్రామాల నుంచి కూడా విద్యార్థులు చేరడం ప్రారంభించారు. ఇక్కడ విద్యనభ్యసించిన వారిలో 23 మంది విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశం పొందగా, ఒకరికి ప్రతిష్టాత్మక నవోదయ పాఠశాలలో ప్రవేశం లభించింది. ప్రస్తుతం పాఠశాలలో 43 మంది విద్యార్థులు ఉన్నారు.

**విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి**

షైనింగ్ టీచర్ తో సమావేశం సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యశాఖ మంత్రి నారా లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉపాధ్యాయురాలి నుంచి ఎంతో హుందాగా సలహాలు సూచనలు స్వీకరించారు. వాటిని ఆచరణలో పెడతామని హామీ ఇచ్చారు. పట్టుదలతో స్కూల్ ను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. సింగిల్ టీచర్ గా ఉండి పెద్దసంఖ్యలో అడ్మిషన్లు తీసుకురావడం చరిత్ర అని ప్రశంసించారు. మీ నుంచి ఎంతో నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కల్యాణి మాట్లాడుతూ.. నా వద్ద చదువుకునే విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే ఆశయంతో పనిచేశాను. ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి విద్య లభిస్తుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో కల్పించాలి. స్టార్ ఆఫ్ ది వీక్ పేరుతో ప్రతి సోమవారం హోం వర్క్, హాజరు, క్రమశిక్షణ, ప్రేయర్, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత యూనిఫాంలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థికి బహుమతి అందజేస్తాను. వారి ప్రోగ్రెస్ ను నిరంతరం పర్యవేక్షిస్తాను. 'దీర్ఘాయుష్మాన్ భవ' పేరుతో విద్యార్థుల పుట్టినరోజు నాడు వ్యక్తిగత పరిశుభ్రత తెలియజేసేలా టీచర్ కు సబ్బు ప్రదానం చేసే సంస్కృతి తీసుకువచ్చాం. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు 'మా తొలి అడుగు' పేరుతో వారికి అవసరమైన పలక, బలపం, పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేస్తాం. ఎవరైనా స్కూల్ కు సెలవు పెట్టాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. నేను సెలవు పెట్టాలన్నా అనుమతి తీసుకుంటాను. పిల్లలు బాగా చదవకపోతే తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడతాను. ప్రతి రోజూ హోంవర్క్ ఇస్తాను. చిన్న పిల్లలకు ఫ్రూట్స్, వెజిటబుల్స్ ఫోటోల ప్రదర్శన ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి కలిగిస్తానని వివరించారు. మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ వల్ల ఎంతో ప్రయోజనం ఉందని, ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనంగా మరో టీచర్ ను కేటాయించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం సీరియస్ గా ఉందని తెలియాలి**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 9,600 పాఠశాలలకు తరగతికో ఉపాధ్యాయుడు ఉన్నారు. భవిష్యత్ లో మరింత మెరుగుపరుస్తాం. విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. స్టార్ ఆఫ్ ది వీక్ ఆలోచన బాగుంది. డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. ఇప్పటికే మెగా పీటీఎం నిర్వహణతో పాటు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నాం. నిజానికి ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది. ఇక్కడే క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు. పట్టుదల ఉంటుంది. విద్యార్థులకు వర్క్ బుక్స్, రాజ్యాంగంపై చిన్నవయసులోనే అవగాహన కలిగించేలా చర్యలు తీసుకున్నాం. ముందు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, మంత్రులు దృష్టిసారిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం సీరియస్ గా ఉందని తెలియాలి. డీఎస్సీ పై 30 కేసులు వేశారు. అన్నింటినీ దాటుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. సమాజంలోనూ మార్పురావాలని, విద్య ద్వారానే ఉన్నతస్థాయికి వెళ్తామన్నారు. ఇకపై ఉత్తమ ఉపాధ్యాయులను కలిసి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. విద్యాశాఖ మంత్రి స్వయంగా కలిసి సత్కరించడం పట్ల ఉపాధ్యాయురాలు కల్యాణి కుమారి హర్షం వ్యక్తం చేశారు.

## ఎనిమిది రోజుల్లో ఐదు దేశాల్లో పర్యటించనున్న మోడీ

ఇవ్వనున్నారు. ఆ తర్వాత అర్జెంటీనా పర్యటనకు వెళ్లనున్నారు. అర్జెంటీనా తర్వాత బ్రెజిల్‌కి బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడ రియో వేదికగా 6 -7 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ సమావేశంలో మోడీ పాల్గొననున్నారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత చివరగా నమీబియాకు చేరుకోకున్నారు.

## ఏడాదిగా ఇదే మా పాలసీఏడాదిగా ఇదే మా పాలసీ

మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలలు జైలు శిక్ష

లీగ్ పార్టీకి చెందిన విద్యార్థి విభాగమైన బంగ్లాదేశ్ ఛత్ర లీగ్ తో సంబంధం కలిగి ఉన్నాడు. గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా మరియు షకీల్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్ కావడం, దానిపై ఆధారాలు వెలుగులోకి రావడంతో ఆమెపై కోర్టు ధిక్కార కేసు నమోదు అయింది. అయితే, గత ఏడాది బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనకర పరిస్థితులతో ప్రధాని పదవి కోల్పోయి, దేశం వదిలిన షేక్ హసీనా.. భారత్‌లో ప్రస్తుతం ఆశ్రయం పొందుతుంది. ఈ క్రమంలో ఆమెతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై యూనస్ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ సైతం జారీ చేసింది. ఆమెను బంగ్లాకు రప్పించేందుకు మహమద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక సర్కార్ అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెల పని చేయండి

రేవంత్ రెడ్డి కోరారు. విదేశాల్లో ఉండే వైద్యులు కూడా అప్పుడప్పుడు హైదరాబాద్ వస్తున్నారని, వారు నిమ్స్ లాంటి ఆసుపత్రుల్లో సేవ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తామని అంటూ త్వరలో మరో 25 ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. బంజారాహిల్స్‌లో నెలకొల్పిన ఏఐజీ ఆస్పత్రిని సీఎం నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన భారతరత్నకు అర్హులని రేవంత్ అన్నారు.. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స కోసం 66 దేశాల నుంచి రోగులు రావడం మనకు గర్వకారణమన్నారు.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని,. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందన్నారు రేవంత్. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. విద్యా వైద్యంకి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు, రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై క్రిమినల్ కేసు

కళ్యాణ్, మాజీ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మదురై పీపుల్ ఫెడరేషన్ ఫర్ కమ్యునల్ హార్మోనీ సంస్థ కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగించారంటూ పవన్ కళ్యాణ్ మీద క్రిమినల్ కేసు నమోదు చేసిన అన్నానగర్ పోలీసులు..!!

## జైలు నుంచి వైసిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విడుదల

తోసిపుచ్చింది. ఈ సందర్భంగా సివిల్ స్వభావం ఉన్న వివాదాన్ని క్రిమినల్ కేసుగా ఎలా పరిగణిస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. అయనకు కింద కోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేసేందుకు నిరాకరించింది సుప్రీం కోర్టు.. ఈ నేపథ్యంలో బెయిల్ పేర్కొన్న షరతులతో వంశీ న్యాయవాదులు జైలు సూపరింటెండెంట్ కు డాక్యుమెంట్లు. దరావత్తు సొమ్ము ఇవ్వడంతో వంశీని విడుదల చేశారు.. కాగా, , 2019 ఎన్నికల సమయంలో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వంశీ నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో నూజివీడు రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వంశీకి బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సీతామహాలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వంశీకి కిందికోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయడానికి నిరాకరించింది. ఇదే సమయంలో, వంశీపై ఉన్న అక్రమ మైనింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

## గోదావరిలో పెరుగుతున్న నీటి మట్టం

తాత్కాలికంగా నిలిపివేసింది. వర్షంతో పాటు గోదావరిలో నీటిమట్టం పెరుగుతున్న కారణంగా అధికారులు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు దేవీపట్నం మండలం దండంగి, డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై గోదావరి వరద ప్రవాహం పెరిగింది. దీంతో గండి పోచమ్మ ఆలయం వైపునకు రాకపోకలు నిలిచిపోయాయి.

# ఘనంగా 'గులిగిందల' జన్మదిన వేడుకలు..

గాజువాక, జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



జీవీఎంసీ 58వ వార్డు వైకాపా అధ్యక్షులు గులిగిందల క్రిష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం సాయంత్రం వార్డు వైకాపా కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, నాయకులు గొందేశీ సత్యనారాయణ రెడ్డి, సొల్మన్ రాజు, ధర్మాల వేణుగోపాల్ రెడ్డి, శ్రీరామ్మూర్తి, పిలక రమణ, వాసు, లాయర్ రాజు, ఉద్దా భాస్కర్, శివ, రామారావు, కోట క్రిష్ణ, పెద్దాడ వెంకటరమణ, అప్పన్న, కన్నబాబు, వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 56వ వార్డులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' ప్రారంభం..



గోపాలపట్నం, జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 56వ వార్డులో బుధవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే వినూత్న కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు గణబాబు పాల్గొని గడిచిన సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలను ప్రతీ ఇంటికి వివరించారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గణబాబు రోడ్లు, మైదానాల పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు రంగనాయకులు, 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ తదితరులతో పాటు వార్డు, నియోజకవర్గ కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వగ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన యువకుడు

గాజువాక, జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్‌కు చెందిన ఏదూరి శంకర్ రెడ్డి తన స్వగ్రామానికి సుమారు కోటి రూపాయిలను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నాడు. చాలామంది ఎదుగుదల కోసం స్వగ్రామాన్ని వదిలి వెళ్ళిపోతారు. కొందరు మరలా తిరిగొచ్చినా గ్రామాభివృద్ధికి ఎటువంటి సహాయ, సహకారాలు అందించరు. అయితే కొందరు మాత్రం తమ మూలాల్ని ఎప్పుడూ మర్చిపోరు. తమ ఎదుగుదలకు మూలం స్వగ్రామమే అని గుర్తించి దానికి తిరిగి కృతజ్ఞతలు చెల్లించేందుకు తమ శ్రమ, సంపదను వినియోగిస్తారు. అటువంటి వ్యక్తులలో ఏదూరి శంకర్ రెడ్డి ఒకరు. తన బాల్యంలోనే తల్లిని కోల్పోయిన ఆయన అతి తక్కువ వయసులోనే జీవన పోరాటంలోకి దిగవలసి వచ్చింది. ఉండటానికి సొంత ఇల్లు లేక, తినడానికి తిండిలేక, చదువుకోవడం ఒక ఆశగా మారిన తరుణాలు అతని బాల్యంలో విడదీయరాని భాగంగా నిలిచాయి. చదువు పట్ల ఉన్న ఆసక్తితో ఉదయం 4 నుండి 6 గంటల వరకు పేపర్ బోయ్ గా, ఆ తరువాత పూర్తి రోజంతా టెక్నీషియన్‌గా పనిచేస్తూ జీవనాన్ని సాగించారు. ఈ కష్టాలన్నింటినీ చవిచూస్తేనే పట్టుదలతో ముందుకు సాగిన ఆయన నేడు ఆఫ్రికా వంటి విదేశీ దేశంలో విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగి తన ఆర్థిక స్థిరత్వాన్ని మలుచుకున్నారు. తన ఎదుగుదలకు కారణం తన స్వగ్రామమే అని తలచిన శంకర్ రెడ్డి దుర్గానగర్ గ్రామాన్ని సుమారు కోటి రూపాయల తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తూ ప్రతీ ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. శ్రీ గిరిదుర్గ ఆలయ అభివృద్ధికి ముఖ్యంగా సహకరించారు. కాశి ఉమామహేశ్వర ఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయం, నవగ్రహ ఆలయం వంటి పుణ్యక్షేత్రాల నిర్మాణానికి తోడ్పడ్డారు. ఆలయానికి అవసరమైన మంచినీటి కోసం బోరు ఏర్పాటు చేశారు. కొండ క్రింద నుండి ఆలయ ప్రాంగణం వరకు వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. ఇది ఆలయానికి వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యాన్ని కలిగిస్తోంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నింటి వెనుక ఆయన నిస్వార్థ సేవా దృక్పథం స్పష్టంగా కనిపిస్తుంది. తన చిన్ననాటి కష్టాలను గుర్తుచేసుకుని వచ్చే తరం యువత ఆ కష్టాలను ఎదుర్కొనకుండా ఉండాలని చేసిన ఈ ప్రయత్నాలు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.



# పోటెత్తిన భక్తులు

## జూన్‌లో 119 కోట్ల ఆదాయం

తిరుపతి, జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)





**ఆపదమొక్కుల వాడు కోనేటి రాయుడు మొక్కులు తీర్చుకునే భక్తులతో ఈ ఏడాది తిరుమల కొండ కిటికిట లాడింది. జూన్ నెలలో సగటున 80వేల మందికి పైగానే భక్తులు శ్రీవారిని దర్శించు కోవడంతో హుండీ ఆదాయం కూడా అనూహ్యంగా పెరిగింది. అవును జూన్ లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో హుండీ ఆదాయం కూడా రికార్డ్ స్థాయిలో లభించిందని టీటీడీ ప్రకటించింది.**

తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు కలియుగంలో అపరకుభేరుడు ఆయనే. వెంకన్న ఆదాయం కూడా ఇప్పుడు అంతకంతకు పెరుగుతుండటమే నిదర్శనం. తిరుమలేశుడి ఆదాయంలో హుండీ ఆదాయం కీలకంగా మారిపోవడంతో వెంకన్న ఆస్తుల విలువ కొండంత అవుతోంది. ఇప్పటికే వెల కట్టలేని ఆస్తులున్న సంపన్నుడైన శ్రీ వెంకటేశ్వరుడి ఆలయం ఏటేటా పెరుగుతూనే ఉంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది వేసవిలో భక్తులతో కొండ కిటకిటి లాడింది. రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం కూడా పెరిగింది. రోజుకు సగటున 80 వేల మంది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వరుడిని దర్శించుకోగా హుండీలో సమర్పించిన కానుకల విలువ కూడా గణనీయంగా పెరిగింది. జూన్ నెలలో రూ 119.86 కోట్ల మేర హుండీ ద్వారా టీటీడీ కి ఆదాయం రాగా 24.08 లక్షల మంది భక్తులు వెంకన్నను దర్శించుకున్నారు. ఇక ఈ నెల ఆఖరి రోజు అంటే జూన్ 30న శ్రీవారి హుండీ ఆదాయం రూ 5.30 కోట్లు రాగా జూన్ 14 న అత్యధికంగా 91,720 మంది శ్రీవారిని దర్శించుకున్నట్లు టీటీడీ చెబుతోంది.

ఇక ఈ నెలలో మొత్తం 5 రోజులు ప్రతిరోజు 90 వేలకు పైగానే భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 10 రోజులు ఒక్కో రోజు 80వేల మంది కి పైగా భక్తులు వెంకన్నను దర్శించుకోవడం మరో రికార్డు. ఇక రోజు సగటున రూ. 4 కోట్ల మేర హుండీ ద్వారా టీటీడీకి ఆదాయం రాగా మొక్కులో భాగంగా శ్రీవారికి తలనీలాలు సమర్పించిన భక్తులు కూడా 10.05 లక్షల మంది ఉన్నారు. ఇక గత మే నెల హుండీ ఆదాయం, శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్యకు భారీ తేడానే ఉండగా వేసవి లో జూన్ నెల టీటీడీ కి కీలకంగా మారింది.


మే నెలలో 23.77 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా హుండీ ద్వారా టీటీడీకి రూ 106.83 కోట్ల ఆదాయం చేకూరింది. ఇలా జూన్ నెలలో భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం రెండూ పెరగ్గా టీటీడీ కూడా భక్తుల సంఖ్య తగ్గట్టుగానే విస్తృత సేవలు అందించింది. తిరుమల యాత్రకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసింది.

# అవన్నీ అవాస్తవాలు..

## భక్తులు నమ్మొద్దంటూ టీటీడీ విజ్ఞప్తి..

తిరుపతి జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు బారులు తీరతారు. శ్రీవారిని దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకుంటారు. అయితే తిరుమల క్షేత్రంలో హెూటల్స్ లో లభించే ఆహారపదార్థాల ధరల గురించి టీటీడీ తాజాగా ఓ ప్రకటన రిలీజ్ చేసింది. తిరుమల తిరుపతి క్షేత్రం హిందువులకు పరమ అవిత్రమైన స్థలం. కలియుగ వైకుంఠం క్షేత్రం తిరుమలలో కొలువైన స్వామివారిని దర్శించుకోవాలని ప్రతి హిందువు కోరుకుంటారు. కోనేటి రాయుడి కోసం తిరుమలకు చేరుకుంటారు. అందుకనే తిరుమల నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ఉంటుంది. భారీ సంఖ్యలో భక్తుల రద్దీతో నిండి ఉంటుంది. అయితే తిరుమలలో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు తగిన సౌకర్యాలను టీటీడీ ఏర్పాటు చేస్తూనే ఉంటుంది.**



భక్తుల కోసం వసతి సదుపాయాలను కల్పిస్తోంది. అన్న ప్రసాదాలను ఉచితంగా అందిస్తోంది. అదే సమయంలో తిరుమల పై అనేక హెూటల్స్ కూడా ఉన్నాయి. ఈ హెూటల్లో దొరికే ఆహార పదార్థాల ధరలు తగ్గయంటూ ఓ వార్త నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలు తమ దృష్టికి వచ్చాయని.. ఈ వార్తలు పూర్తిగా అసత్యం అని దీనిని భక్తులు నమ్మవద్దు అంటూ టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. తగ్గిన ఆహార పదార్థాల ధరలు అంటూ ప్రచారం చేస్తున్న వార్తలతో పాటు, ఇతర వివరాలు పూర్తిగా అబద్ధమని వెల్లడించింది. అంతేకాదు ఇలాంటి వార్తలు ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. తిరుమల తిరుపతి క్షేత్రానికి సంబంధించిన ఏ విషయంపై ఎటువంటి సమాచారం భక్తులకు కావల్సినా అధికారిక టీటీడీ వెబ్ సైట్ www.tirumala.orgని సందర్శించడం ద్వారా లేదా టీటీడీ కాల్ సెంటర్ 18004254141కి ఫోన్ చేసి మాత్రమే తెలుసుకోవాలని అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# బెదిరించేందుకు స్మశాన వాటికకు వెళ్లాడు

విశాఖపట్నం జులై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**శ్మశాన వాటికలో గొడవకు వెళ్లిన రౌడీషీటర్ మృతిచెందిన ఘటన కలకలం రేపుతోంది. జైలు నుంచి బయటకొచ్చిన కొన్ని రోజులకే, మద్యం మత్తులో స్మశాన వాటిక సిబ్బందిని బెదిరించేందుకు వెళ్ళి ఎల్లాజీ%ూ% చివరకు అదే చోట ప్రాణాలు కోల్పోయాడు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి**

ఆయనో రౌడీ షీటర్.. ఇటీవలే జైలు నుంచి బయటకు వచ్చాడు.. మద్యం తాగి బెదిరింపులు ప్రారంభించాడు.. స్మశాన వాటికలో వెళ్లి అక్కడ సిబ్బందిని బెదిరించాడు%ూ% చంపేస్తానని కత్తి తీసాడు.. దీంతో ప్రాణభయంతో ఎదురు దాడి చేశారు అక్కడ సిబ్బంది. గడ్డపారతో తలపై మోదడంతో రౌడీ షీటర్ ప్రణాలు కోల్పోయాడు.



విశాఖ వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ నాగమణి ఎల్లాజీ (35) జ్ఞానాపురం శ్మశానవాటికలో హత్యకు గురయ్యాడు. కొంతమంది స్నేహితులను వెంటపెట్టుకుని శ్మశానవాటికకు వెళ్లిన ఎల్లాజీ%ూ%అక్కడ పనిచేస్తున్న వారిని డబ్బులు డిమాండ్ చేశాడు. తమ వద్ద లేవని వారు సమాధానం చెప్పినా వినకుండా బెదిరించాడు. వాగ్వాదానికి దిగాడు. ఆ సమయంలో ఎల్లాజీ తన జేబులో ఉన్న చాకు తీసి నరసింహమూర్తి, గణేష్‌ను చంపేస్తానని బెదిరించాడు. దీంతో నరసింహమూర్తి తన చేతిలో ఉన్న గడ్డపారతో ఎల్లాజీ తలపై మోదాడు. అక్కడికక్కడే ఎల్లాజీ మృతిచెందాడు. కంచరపాలెం పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా హత్యకు గురైన ఎల్లాజీ గత నెల 23న జైలు నుంచి విడుదలయ్యాడు. మృతుడు ఎల్లాజీపై వన్ టౌన్ లో రౌడీ షీట్.. వన్ టౌన్ టూ టౌన్ ఫోర్త్ టౌన్ సహ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. ఎల్లాజీ హత్యలో ప్రధాన నిందితుడుతో పాటు అతనికి సహకరించిన మరికొంతమందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

గురువారం 03 జులై 2025

## 'సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని' ప్రారంభించిన అయితా బత్తుల ఆనందరావు




**అమలాపురం, జూలై 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఉప్పలగుప్తం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామంలో ప్రారంభించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలను సూచించిన గౌరవ శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు , ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు , మాజీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, . కొత్తపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు లంకె శ్రీనివాస్, ఈదరపల్లి శ్రీనురాజు, మల్లాడి రమణ, గుత్తుల శ్రీనివాసరావు, దోనిపాటి అశోక్,కుంచె వెంకన్నబాబు,క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## రావులపాలెంలో చెత్త సేకరణ పై ఇంటింటా ప్రచారం.








**రావులపాలెం: జూలై 02,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ఇంటింటా చెత్త సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న విషయం తెలిసిందే. అందుకనే ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఈ ఇంటింటా తడిపొడి చెత్త సేకరణపై విస్తృతస్థాయి ప్రసారం చేపడుతున్నారు. అందులో భాగంగానే రావులపాలెం గ్రామ పంచాయతీ వారు తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి స్వచ్ఛ రావులపాలెం పేరుతో కరపత్రాలు, ఇంటి గోడలకు అంటించే స్టిక్కర్లను తయారు చేయించారు. వాటిని బుధవారం ఆ గ్రామ ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్ దుర్గాప్రసాద్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేసి అవగాహన కల్పించారు. తడి చెత్త అంటే ఏముండాలి పొడి చెత్త ఏముండాలి, ప్రమాదకరమైనవి ఏమిటి అనే విషయాలను ఆ కరపత్రాలలో ముద్రించారు. ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని ఆయా గృహిణిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు.

### -ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన. - వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి.



**ఆత్రేయపురం: జూలై 02, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కూటమి పాలనలో రాష్ట్రం వికాస దిశగా ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం కోనసీమ జిల్లా వాడపల్లిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజల మధ్యకి వెళ్లి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకు అమలైన హామీలను, సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఇబ్బందులను గుర్తు చేస్తూ విధ్వంస పాలనతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాం. ప్రజల అభిలాషలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధికి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కరుటూరి నరసింహారావు, కుశంపూడి రామకృష్ణంరాజు, కాయల జగన్నాధం, ఎరుబండి రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు వ్యవహారంలో సజ్జల స్పష్టత ఇవ్వాలి.

### -చిర్ల జగ్గిరెడ్డి వక్ర వ్యాఖ్యలు మానుకోవాలి.






**కొత్తపేట: జులై 02, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మెడికల్ సీట్ కుంభకోణంలో పాత్ర ఉందన్న ఒక దినపత్రికలో వచ్చిన వార్తపై ఆయన స్పందించి తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. కొత్తపేటలో టిడిపి నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో రావులపాలెం టిడిపి మాజీ మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు మాట్లాడుతూ కథనంలో పేరు చెబుతున్న అడపా ప్రేమచంద్ కొత్తపేట నియోజకవర్గంలోని వాడపాలెం గ్రామానికి చెందిన మతబోధకుని కుమారుడు. ఈ వ్యవహారంలో అసలు విషయం ఏమిటో చెప్పకుండా, ఆయనపై రాజకీయ రంగు పులుమే ప్రయత్నం జరుగుతోంది.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ అడపా ప్రసాద్ టిడిపీ అనుకూలుడు అని వ్యాఖ్యానించారు. కానీ, మెడికల్ సీట్ కోసం డబ్బు వసూలు విషయంలో ఏమీ మాట్లాడలేదు. ఇదే అసలు విషయంలో మళ్లీ మతాన్ని, రాజకీయాన్ని కలపడం అనవసరం. 8 ఏళ్ల క్రితం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్న ఫోటోను చూపిస్తూ మతబోధకుడు ఆయన అనుచరుడన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇదే సమయంలో, అడపా ప్రేమచంద్‌తో కలిసి ఉన్న సజ్జల ఫోటోను ఎలా అర్థం చేసుకోవాలి.? అతనికి సంబంధం ఉందా లేదా అన్నది ఆయనే చెప్పాలి.ఏ పరిణామం జరిగినా సత్యానందరావు పేరును లాగడం చిర్ల జగ్గిరెడ్డికి అలవాటైపోయిన విషయం. వాస్తవాలను వక్రీకరించే రాజకీయాలు మానుకోవాల్సిన అవసరం ఉందిని రామారావు అన్నారు. ఈ సమావేశంలో పల్లి ఏసు, కాస విజయ సాగర్, గలిశెట్టి వీరేష్, బొంతు రాంబాబు, పసుపులేటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో వకళమాత అన్నదాన భవనానికి రూ.50,001 విరాళం.



**ఆత్రేయపురం: జూలై 02, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమల, ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనానికి విశాఖపట్నం గాజువాక వాస్తవ్యులు సాయి వైష్ణవి ఇన్ఫ్రా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నాగబిల్లి అప్పలరాజు, సంతోషి దంపతులు, కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకుని రూ.50,001 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, అర్చకులు, ఆలయ సిబ్బంది దాత కుటుంబానికి స్వామివారి ఫోటో, తీర్థ ప్రసాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు సేవలు ఎనలేనివి



**కొత్తపేట, జూలై 2, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డిప్యూటీ ఎంపీడీవోగా దంగేటి సుబ్బారావు అందించిన సేవలు ఎనలేనివని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కొనియాడారు. కొత్తపేట మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ గత నెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన సుబ్బారావుకి బుధవారం కార్యాలయంలో ఘన సత్కారం జరిగింది. ఎంపీపీ మార్గన గంగాధరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుబ్బారావు దంపతులను డి.ఎల్.పి.ఓ ఏ.రాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. పలువురు మాట్లాడుతూ వి.డి.ఒ స్థాయి నుంచి సుమారు 36 ఏళ్ళ పాటు సుబ్బారావు పంచాయతీ రాజ్ శాఖలో అందించిన సేవలు ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఒ టి.వి.రాజేశ్వరరావు, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం ఎంపీడీవోలు పి.ఎస్.నరేష్ కుమార్, ఇ.మహేశ్వరరావు, బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ మోహిత్ కు సత్కారం.



**ఆత్రేయపురం, జూలై 02: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలానికి చెందిన ర్యాలి గ్రామంలో జన్మించిన లండన్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ ను మంగళవారం రాత్రి వైద్య దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు.డాక్టర్ మోహిత్ ఫిజియోథెరపీలో అంతర్జాతీయ స్థాయిలో విశేష సేవలందిస్తున్నారని, ఆయన సేవా దృక్పథం దేశభక్తికి నిదర్శనమని వక్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం వర్ధన్ రావు, మాతంశెట్టి రామలింగేశ్వర రావు, మాతంశెట్టి శ్రీనివాస్, గోపాలకృష్ణ, గోగుల నాగేశ్వరరావు, ర్యాలి కేశవ స్వామి ఆలయ ఆస్థాన వేద పండితులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన విద్యుత్ స్తంభం..త్రుటిలో తప్పిన ప్రమాదం

### -ప్రాణాలతో బయటపడ్డ యువకుల వీడియో వైరల్





**ఆలమూరు,జూలై 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం మడికి గ్రామంలో 11 కేవి విద్యుత్ వైర్లపై కొబ్బరి చెట్టు పడటంతో విద్యుత్ స్తంభం ఒక్కసారిగా కూలిపోయింది. మడికి జాతీయ రహదారి నుండి దుళ్ళ వెళ్లే కాలువ గట్టు రోడ్డుపై బుధవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఇంటి నిర్మాణానికి అవసరమైన పనిముట్లు అద్దెకు ఇచ్చే ఇంటి వద్దకు అదే గ్రామానికి చెందిన ఇరువురు యువకులు సామాన్లు కోసం వెళ్లారు.ఆ యజమాని కోసం బయట ఎదురు చూస్తుండగా ఆ ఇద్దరు యువకులపై ప్రాణాంతకమైన విద్యుత్ వైర్లు పడుతుండటం గమనించిన వారు త్రుటిలో తప్పించుకుని సురక్షితంగా బయటపడ్డారు.అయితే అద్దికిచ్చే సామన్లు ఎవరు పట్టికెళ్లుతున్నరు..? ఎవరు తిరిగి తెస్తున్నారు అనేది తెలుసు కోవడానికి ఏర్పాటు చేసిన ఆ ఇంటి సిసి కెమారాలో ఈ ప్రమాద దృశ్యాలు రికార్డు అయ్యాయి. ఒళ్లు జలదరించే ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఆ యువకులు చాకచక్యంగా ఎంతో చురుకుదనంతో తప్పించుకున్న తీరు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి ప్రమాద సమాచారం తెలియగానే చొప్పెల్ల విద్యుత్ సబ్ స్టేషన్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, విద్యుత్ సరఫరా ఆగకపోతే భారీ ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. కాగా స్థానిక విద్యుత్ శాఖ సిబ్బందిచే ప్రమాద సమాచారం తెలుసుకున్న ఆలమూరు ఏఈ డీఎంకే దుర్గాప్రసాద్, ఎల్ ఐ సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికపై కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ ను పునరుద్ధించారు.

## బిఎస్పి జిల్లా ఇంచార్జ్ గా వాకపల్లి భీమారావ్

**కాట్రేనికోన, జూలై 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ముమ్మిడివరంనియోజకవర్గం కాట్రేనికోన మండలం, దొంతి కుర్రు గ్రామానికి చెందిన వాకపల్లి భీమారావ్ ను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బీఎస్పీ పార్టీ ఇన్చార్జిగా రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ నియమించినట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు గా ఉన్న ఈయనను జిల్లా ఇంచార్జ్ గా నియమిస్తూ ముమ్మిడివరం నియోజకవర్గం భాధ్యతలు అప్పగించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గత 2024 అసెంబ్లీ ఎన్నికలలో ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన వాకపల్లి భీమారావు నియోజవర్గ స్థాయిలో టీడీపీ, వైసీపీ తరువాత మూడవ స్థానంలో ఓట్లు తెచ్చుకున్నట్లు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ పరంగా జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ నియామకం పట్ల నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు బడుగు భీమేశ్వరరావు, కన్వీనర్లు కుసుమ శ్రీనివాస్,కమిడి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బండి మరిదేశ్, ప్రధాన కార్యదర్శి పరమట వెంకటేశ్వరరావు, కార్యదర్శి విప్పర్తి శ్రీనివాస్,ట్రెజరర్ నందికి క్రాంతి కుమార్, కాట్రేనికోన మండల అధ్యక్షులు కే నరసింహమూర్తి, తాళ్లరేవు మండలం అధ్యక్షులు మోకా మధు తదితరులు ఈయనకు అభినందనలు తెలిపారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరించిన నాయకులు



**చింతలపూడి, జూలై 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** చింతలపూడి పట్టణంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం టిడిపి చింతలపూడి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మొదట టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక వెలమపేట లో డోర్ టూ డోర్ వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమం గురించి ప్రజలకు వివరించి భవిష్యత్తు లో ప్రభుత్వం నుండి రాబోయే పథకాలు గురించి తెలియజేయడం జరిగింది.స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని ఎమ్మెల్యే రోషన్ ద్వారా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ టిడిపి అధ్యక్షులు తాటి. అప్పారావు, ప్రధాన కార్యదర్శి బోడ. నాగభూషణం,మాజీ సర్పంచ్ చిట్లూరి. ధర్మరాజు,ఐటీడీపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ.అనీష్ కుమార్, జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి. శేషగిరిరావు,తిరుమిల్లి. రామారావు, మన్యం. సత్య కుమార్,కంభం. రమేష్, నత్తా. రవి, మద్దా ఆనంద్ కుమార్,చిట్లూరి రాజా,పూడి సుబ్బారావు, వేములపల్లి సూరిబాబు,బూసి రమేష్,జైపాల్,హెచ్చు యోహాను, బూడి రమణ, బాణావత్ ప్రభాకర్,డాన్,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**టీ.నర్సాపురం, జూన్ 2 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** పోలవరం నియోజవర్గం టీ నర్సాపురం మండలం రాజు పోతే పల్లి గ్రామంలో" సుపరిపాలనలో తొలి అడుగు "కార్యక్రమం ప్రారంభించిన క్లస్టర్ ఇంచార్జ్ జయవరపుశ్రీరామ్ మూర్తి, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీ నల్లూరి వెంకట చలపతిరావు , ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమం గురించి వివరించే భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రాబోయే పథకాల గురించి తెలియజేయడం జరిగింది స్థానికంగా ఉన్న సమస్యలు డోర్ టు డోర్ తిరిగితెలుసుకుని నాయకులతో అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో భూత్ ఇంచార్జ్ లు,గుండు శ్రీనివాసరావు,బొంతు శ్రీను , తెలుగుదేశం పార్టీ నాయకులు నెక్కలపూడి రామచంద్ర రావు , కేసిన వెంకటేశ్వరరావు ,మాజీ సర్పంచ్ గుమ్మల్ల బాలరాజు మరియు అనిల్ ,ఆనంద్, ప్రేమ్ కుమార్ , భూత్ ఇంచార్జ్ అద్దంకి రామారావు, యూనిట్ ఇంచార్జ్ దావులూరు మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది

## -టిడిపి పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు



**చింతలపూడి, జులై 2 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఘనత చంద్రబాబు కే దక్కిందని చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రం లింగపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పాలన పోయి సుపరిపాలనకు అదికారం వచ్చి సంవత్సర కాలమైందన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు గరిమళ్ల చలపతిరావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడి, గారపాటి బుజ్జియ్య, మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జున రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి శ్రీను, మండల తెలుగు యువత నాయకులు అసిలేటి అజయ్, ఐటిడిపి నాయకులు తాతిన రాధాకృష్ణ మండల జనసేన అధ్యక్షులు మహేష్, బీజేపీ నాయకులు నాగేశ్వరరావు, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సందేపుడి సాయి ప్రభాకర్ పాడె మోసిన ఏపీ టైకార్ చైర్మన్ శ్రీనివాస్



**టీ. నర్సాపురం, జూలై 2 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** టీ. నర్సాపురంకి చెందిన సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ సందేపుడి సాయి ప్రభాకర్ మరణించిన వార్త తెలియగానే వారి స్వగృహమునకు వెళ్లి నివాళులు అర్పించిన బొరగం శ్రీనివాసులు, ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రభాకర్,ఎన్నో సేవలందించారని ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు వారి వెంట శీలం వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జోను బోయిన సోంబాబు, మాజీ మండల ప్రెసిడెంట్ పిన్నమనేని మధు, రాష్ట్ర సీనియర్ నాయకులు జయవరపు శ్రీరామమూర్తి, తోట లక్ష్మీనారాయణ, కాల్నీడి రాంబాబు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే అమిలినేని






**కళ్యాణదుర్గం, జులై 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు మండల కేంద్రంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సందర్శించారు. పాఠశాల చైర్మన్ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం డిస్కులు లేవని విన్నవించగా వారికోసం 40 లక్షల రూపాయలు తన సొంత నిధులతో వెచ్చించి తెప్పించారు. త్వరలోనే పాఠశాలకు అందించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్వయంగా తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం సారె



**జగ్గయ్యపేట, జూల్కై 2 (తెలుగురాష్ట్రం విలేకరి):** పెనుగంచిప్రోలు గ్రామం లోని మహిళ ముత్తైదువులు, భక్తులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి మరియు పరివార దేవతలకు ఆషాఢ మాసం సారె, అత్యంత భక్తశ్రద్ధలతో సారె సమర్పించారు. వారికి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి, దర్శనం కలిపించి, వేద ఆశీర్వచనం చేయించి, అందరికీ అమ్మవారి అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలనపై టీడీపి శ్రేణులకు దిశానిర్దేశం ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం, జూలై2(తెలుగు రాష్ట్రం విలేకరి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఈరోజు రంపచోడవరం ఆర్ పి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ట్రైనింగ్ ప్రోగ్రాం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అధ్యక్షతన జరిగింది.కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు వేసిన సందర్భంగా గడిచిన ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి విస్తృతంగా ఏలా తీసుకుని వేళలో తెలుగుదేశం పార్టీ యూత్,క్లస్టర్, ఇంచార్జీలకు వివరించారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించిన యాప్ ఏవిధంగా వినియోగించాలి. ఫోటోలను ఎలా అప్లోడ్ చేయాలి అనే ప్రోగ్రాం ట్రైనర్ బాచినేని శ్రీకాంత్ వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు చిన్నంబాబూ రమేష్,శీతంశెట్టి వెంకటేశ్వరరావు,జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత,11మండలాలకు సంబంధించిన బూత్ ఇంచార్జ లు,మండల కన్వీనర్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి,140 సంక్షేమ పథకాలు అమలు



**జగ్గయ్యపేట, జూల్కై 2 (తెలుగురాష్ట్రం విలేకరి):** మండలం, తిరుమలగిరి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ మరియు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, పరిశీలకులు దొంతు చిన్న బుధవారం వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తిరుమలగిరి దేవస్థాన మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు, దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసరావు, క్లస్టర్ అడుసుమల్లి ప్రభాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండు కిషోర్, గుమ్మ మధు, గుమ్మ వెంకటేష్, కాశినీడి బుజ్జిబాబు, యామర్తి బోస్ యాదవ్, ఇమ్మడి వెంకటేశ్వరరావు, గుడారు నాగర్జున, కరిసే సాలమన్ రాజు, కరిసే రవి, బొప్పాల మనోజ్, ఎనికె గోపి, ఆళ్లూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులు సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ ముందు ధర్నా



**దేవీపట్నం, జూలై 2(తెలుగు రాష్ట్రం విలేకరి):** దేవీపట్నం మండలంలో ఉన్న పోలవరం నిర్వాసితుల కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ ముందు సిపిఎం నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పెండింగ్లో ఉన్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని,నిర్వాసిత కాలనీలలో మంచినీటి సమస్య పరిష్కరించాలని,ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసారు.అందుకు స్పదించిన ప్రాజెక్టు అధికారి వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని,భూమికి భూమి,18 సంవత్సరాల నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంబంధించిన సమస్యలుపై అధికారులకు విన్నవిస్తానని హామీ ఇచ్చారు.ఒకవేళ వారంలో ఒక సమస్య పరిష్కరించకపోతే ఐటీడీఏ ముట్టడిస్తాం అని రంపచోడవరం సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ వాణిశ్రీ హెచ్చరిక చేశారు.

# ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాల అమలు చేసి మాట నిలుపుకున్నాం-ఎమ్మెల్యే అమిలినేని










**కళ్యాణదుర్గం, జూలై 1 (తెలుగురాష్ట్రం విలేకరి):** గంటయ్యదొడ్డి గ్రామానికి చెందిన గిరి దివ్యాంగుడుకి తన స్వంత నిధులతో రెండు నెలల పింఛన్ ఎమ్మెల్యే అమిలినేని అందజేశారు.వచ్చే నెల నుంచి పింఛన్ మంజూరు చేయించామని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామని తెలిపారు. శెట్టూరు మండలం పెరుగుపాళ్యం గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గ్రామ సమస్యలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జు మండల పార్టీ కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి రామరాజు మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్ హనుమంతరెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి, మాజీ ఎంపీపీలు మానస, చిత్తప్ప సర్పంచులు కుమార్ చెన్నకేశవ, సిద్ధారెడ్డి ప్రభాకర్ రెడ్డి నగేష్ తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాపికొండలు విహార యాత్రకు బ్రేక్



**దేవీపట్నం, జూలై 2(తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం గండి పోశమ్మ ఆలయం వద్ద ఉన్న బోటింగ్ పాయింట్ నుండి పాపికొండలు వెళ్లే విహారాయత్రకు బ్రేక్ పడింది.గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి వరద రావడం గోదావరి నీటిమట్టం పెరిగిపోవడంతో తాత్కాలికంగా నిలిపివేశారు.వర్షాలు కురవడంతో గోదావరి నీటిమట్టం పెరగడం అలాగే మండలంలోని గ్రామాల మధ్య రహదారి మీద గోదావరి ప్రవహిస్తూ రాకపోకలు నిలిచిపోయాయి.నీటిమట్టం తగ్గిన తర్వాత యాత్రను పునఃప్రారంభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# 49వ సారి రక్తదానం చేసిన బరకట సురేష్



**అమలాపురం, జూలై 2 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** పట్టణానికి కి చెందిన కనకాల దొరబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడ ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. అత్యవసరంగా ఆపరేషన్ చేయుటకు ఓ-పాజిటివ్ రక్తం కావలసి ఉండగా బరకట సురేష్ కాకినాడ వచ్చి శ్రీ యువసేన బ్లడ్ సెంటర్ లో రక్తం దానం చేశారు. అతను రక్తదానం చేయడం ఇది 49వ సారి కావడం విశేషం. ఈ సందర్భంగా దొరబాబు సురేష్ కు ధన్యవాదాలు తెలిపారు.



# టీమిండియాలో భారీ మార్పులు?

## రెండో టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లండ్

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ప్రస్తుతం రెండో టెస్టుకు రెడీ అయింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. మొదటి మ్యాచ్‌లో ఓడిపోవడంతో ఈసారి భారత జట్టులో కొన్ని కీలక మార్పులు ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా రెండో టెస్టులో ఆడకపోవచ్చు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపిన వివరాల ప్రకారం.. బుమ్రాకు కొంత విశ్రాంతి ఇచ్చి, వచ్చే వారం జరిగే మూడో టెస్టుకు సిద్ధం చేయాలని చూస్తున్నారు. అంటే, ఎడ్జ్‌బాస్టన్‌లో బుమ్రా బౌలింగ్ చూడలేమని అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.



బుమ్రా స్థానంలో బెంగాల్ పేసర్ ఆకాష్ దీప్ కు అవకాశం దక్కే అవకాశం ఉంది. అలాగే, ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను తీసుకునే ఆలోచనలో ఉన్నారని సమాచారం. ఇంకో మార్పు కూడా ఉండే అవకాశం కనిపిస్తుంది. నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకోవచ్చు. ఒకవేళ అతనికి చోటు దక్కితే, సాయి సుదర్శన్ లేదా కరుణ్ నాయర్ లలో ఒకరు బెంచ్‌కు పరిమితం కావచ్చు.

చాలామంది క్రికెట్ నిపుణులు కుల్‌దీప్ యాదవ్ ను జట్టులోకి తీసుకోవాలని కోరుతున్నారు. కానీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం రెండో స్పిన్నర్‌ను మొదటి రోజు ఎలా ఉపయోగించుకోవాలని ముఖ్యమని చెబుతూ.. కుల్‌దీప్‌కు మళ్ళీ ఛాన్స్ దక్కకపోవచ్చని పరోక్షంగా సూచించాడు. మొత్తానికి, రెండో టెస్టులో టీమిండియా కొత్త కాంబినేషన్‌తో బరిలోకి దిగబోతోంది.

రెండో టెస్టుకు భారత్ తుది జట్టు : యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్.

# జింబాబ్వేకు 'కోడి' దెబ్బ..

## అరంగేట్రంలోనే అదరగొట్టిన దక్షిణాఫ్రికా పేసర్!

సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్?తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు? అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుద్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్?కు పంపాడు.

సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు.



### కోడి యూసుఫ్ బ్యాక్‌గ్రౌండ్ ఏంటి?

కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.

కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ SA20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరఫున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు. ప్రస్తుతం టెస్ట్ అరంగేట్రం చేయడం ద్వారా తను ఇంటర్నేషనల్ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.

# మరణించిన 15 ఏళ్ల తర్వాత టెస్ట్ అరంగేట్రం..

## క్రికెట్ హిస్టరీలోనే షాకింగ్ సీన్.. ఎవరంటే?



క్రికెట్ చరిత్రలో ఎన్నో వింతలు, విశేషాలు ఉన్నాయి. కొన్ని సంఘటనలు వినడానికి విడ్డూరంగా, నమ్మశక్యం కానివిగా అనిపిస్తాయి. అలాంటి అద్భుతమైన, విచిత్రమైన కథలలో ఒకటి ఇంగ్లాండ్ క్రికెటర్ హ్యారీ లీది. అతను మరణించినట్లు ప్రకటించిన 15 సంవత్సరాల తర్వాత ఇంగ్లాండ్ టెస్ట్ జట్టు తరఫున తన అరంగేట్రం చేశాడు..! ఇది నిజంగా ఎలా సాధ్యమైంది? అతని కథ వెనుక ఉన్న ఆసక్తికరమైన సంఘటనలు ఏమిటో చూద్దాం.

### మొదటి ప్రపంచ యుద్ధం - మృతుడిగా ప్రకటన..

హెన్రీ విలియం "హ్యారీ" లీ అక్టోబర్ 26, 1890న లండన్‌లో జన్మించాడు. అతను మిడిల్‌సెక్స్ కౌంటీ క్రికెట్ క్లబ్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడేవాడు. ఆల్-రౌండర్‌గా, అతను కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్, ఆఫ్-బ్రేక్, స్లో-మీడియం పేస్ బౌలింగ్ వేసేవాడు.

మొదటి ప్రపంచ యుద్ధం (1914-1918) ప్రారంభమైనప్పుడు, హ్యారీ లీ బ్రిటీష్ సైన్యంలో చేరాడు. 1915లో, ఆయన లండన్ రెజిమెంట్‌లో భాగంగా "బాటిల్ ఆఫ్ ఆబర్స్‌రిడ్జ్" యుద్ధంలో పాల్గొన్నాడు. ఈ యుద్ధం చాలా భీకరంగా జరిగింది. ప్రాణనష్టం భారీగా ఉంది. ఈ పోరులో, హ్యారీ లీ కనిపించకుండా పోయాడు. అతనిని మరణించినట్లు ప్రకటించారు (%జూతీవంబవవస నముఃస%). అతని తల్లిదండ్రులు అతని కోసం స్మారక కార్యక్రమం కూడా నిర్వహించారు.

అయితే, ఈ కథ ఇక్కడితో ముగియలేదు. అదృష్టవశాత్తూ, హ్యారీ లీ యుద్ధంలో బతికి బయటపడ్డాడు. అతను గాయపడినా, మరణం అంచు వరకు వెళ్ళి తిరిగి వచ్చాడు. యుద్ధం ముగిసిన తర్వాత, లీ మళ్లీ క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. అతను తన ఫస్ట్-క్లాస్ కెరీర్‌ను కొనసాగించాడు. మిడిల్‌సెక్స్ తరఫున స్థిరంగా రాణించాడు.

అతని అద్భుతమైన పునరాగమనం తర్వాత, హ్యారీ లీ చివరకు 1931లో ఇంగ్లాండ్ టెస్ట్ జట్టుకు పిలుపు అందుకున్నాడు. ఇది ఎలా జరిగిందంటే, 1930-31లో ఇంగ్లాండ్ జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్నప్పుడు, కీలకమైన మూడో టెస్ట్‌కు ముందు ఏడుగురు ఇంగ్లాండ్ ఆటగాళ్లు గాయాలు, అనారోగ్యం కారణంగా మ్యాచ్‌కు దూరమయ్యారు. జట్టుకు ఆటగాళ్ల కొరత ఏర్పడటంతో, సౌతాఫ్రికాలోని గ్రాహంస్‌టౌన్‌లో సెయింట్ ఆండ్రూస్ కాలేజ్, రోడ్స్ యూనివర్సిటీలలో కోచ్‌గా పనిచేస్తున్న హ్యారీ లీని అత్యవసరంగా జట్టులోకి తీసుకున్నారు.

అందుకే, ఫిబ్రవరి 13, 1931న, జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో హ్యారీ లీ తన అరంగేట్రం చేశాడు. అతను మరణించినట్లు ప్రకటించిన దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఇది జరిగింది. ఈ మ్యాచ్ అతని ఏకైక టెస్ట్ మ్యాచ్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో అతను మొదటి ఇన్నింగ్స్‌లో 18 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 1 పరుగు చేసి మొత్తం 19 పరుగులు సాధించాడు.

40 ఏళ్ల హ్యారీ లీ కౌంటీ సర్క్యూట్‌లో అద్భుత ప్రదర్శన ఇచ్చాడు. అప్పటికి, అతను ఒక సీజన్‌లో 13 సార్లు 1,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఘనతను సాధించాడు. 1915లో ఆయన మరణించిన పదిహేను సంవత్సరాల తర్వాత, ఫిబ్రవరి 1931లో, ఇంగ్లాండ్ జట్టులో తన టెస్ట్ అరంగేట్రానికి ఆయన ఎంపికయ్యారు. ఇది కేవలం ఎంపిక మాత్రమే కాదు, హ్యారీ లీకి ఇది రెండవ జీవితం. సిరీస్‌లోని నాల్గవ టెస్ట్‌లో, హ్యారీ ఇంగ్లాండ్ తరఫున ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. అతను మొదటి ఇన్నింగ్స్‌లో 18 పరుగులు చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో కేవలం 11 పరుగులు జోడించాడు. కాగితంపై, ఈ గణాంకాలు ఎవరి దృష్టిని ఆకర్షించకపోవచ్చు. కానీ అతనికి మొదటి, చివరి టెస్ట్ మ్యాచ్.

హ్యారీ లీ కథ నిజంగా అద్భుతమైనది. మరణం అంచు నుంచి తిరిగి వచ్చి, తాను మరణించినట్లు ప్రకటించబడిన చాలా సంవత్సరాల తర్వాత దేశం తరఫున టెస్ట్ క్రికెట్ ఆడటం అతని ధైర్యానికి, క్రికెట్ పట్ల అతని అంకితభావానికి నిదర్శనం. ఇది క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేకమైన, ఎప్పటికీ గుర్తుండిపోయే సంఘటనగా నిలిచిపోయింది.

### 1934 లో రిటైర్మెంట్..

1934 లో పదవీ విరమణ చేసిన తర్వాత, హ్యారీ లీ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అంపైర్‌గా పనిచేశాడు. తరువాత డౌన్‌సైడ్ స్కూల్‌లో కోచ్‌గా పనిచేశాడు. అతను 90 సంవత్సరాల వయస్సులో మరణించాడు.

# ఐపీఎల్‌లో అట్టర్ ఫ్లాప్.. ఎంఎల్‌సీలో సూపర్ హిట్..

మేజర్ లీగ్ క్రికెట్ 2025లో వెస్టిండీస్ విధ్వంసక బ్యాట్స్‌మెన్ షిమ్రాన్ హెట్మెయర్ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. అతను గత మూడు మ్యాచ్‌లలో తన బ్యాటింగ్ పరాక్రమాన్ని ప్రదర్శిస్తూ, 22 సిక్సర్లతో సహా 239 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని మెరుపులు సీటెల్ ఓర్కాస్‌కు వరుస విజయాలను అందించి, ప్లేఆఫ్‌ల రేసులో నిలిపాడు.

### MI న్యూయార్క్‌పై అజేయంగా 97 పరుగులు..

సీజన్ ప్రారంభంలో ఐదు వరుస పరాజయాలతో సతమతమవుతున్న సీటెల్ ఓర్కాస్‌కు, జూన్ 27న %వీ×% న్యూయార్క్‌తో జరిగిన మ్యాచ్‌లో షిమ్రాన్ హెట్మెయర్ ఊపిరి పోశాడు. 238 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఓర్కాస్ ఒక దశలో కష్టాల్లో పడింది. కానీ, 6వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన హెట్మెయర్ కేవలం 40 బంతుల్లో 9 సిక్సర్లతో అజేయంగా 97 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. చివరి బంతికి 6 పరుగులు అవసరమైనప్పుడు కీరన్ పొలార్డ్ బౌలింగ్‌లో అద్భుతమైన సిక్సర్ కొట్టి తన జట్టుకు సంచలన విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌ను MLC చరిత్రలో గొప్ప ఇన్నింగ్స్‌లలో ఒకటిగా అభివర్ణిస్తున్నారు.

### లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌పై అజేయంగా 64 పరుగులు..

ఆ మరుసటి రోజే, లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌తో జరిగిన మరో మ్యాచ్‌లో హెట్మెయర్ తన ఫామ్‌ను కొనసాగించాడు. 200 ప్లస్ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, కేవలం 26 బంతుల్లో 6 సిక్సర్లతో 64 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి, జట్టుకు వరుసగా రెండో విజయాన్ని అందించాడు. ఈ రెండు మ్యాచ్‌లలో అతను జట్టుకు విజయాలను అందిస్తూ హీరోగా నిలిచాడు.

### శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌పై అజేయంగా 78 పరుగులు..



జూలై 1న శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా హెట్మెయర్ బ్యాట్ ఝుళిపించాడు. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సీటెల్ ఓర్కాస్, 89 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో హెట్మెయర్ మరోసారి రంగంలోకి దిగి 37 బంతుల్లో 7 సిక్సర్లతో అజేయంగా 78 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఇది అతని వరుసగా మూడవ అద్భుతమైన ఇన్నింగ్స్. ఈ మూడు మ్యాచ్‌లలో కలిపి అతను 22 సిక్సర్లతో 239 పరుగులు చేసి ఒక్కసారి కూడా అవుట్ కాకుండా జట్టుకు విజయాలను అందించడం విశేషం. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన హెట్మెయర్, %మీాజ% 2025లో మాత్రం తన విధ్వంసక బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అతని ప్రస్తుత ఫామ్ రాజస్థాన్ రాయల్స్‌కు కూడా శుభవార్త, ఎందుకంటే %ఖూా% 2026 వేలానికి ముందు అతని రిటెన్షన్ అవకాశాలను ఇది గణనీయంగా పెంచుతుంది. రాబోయే మ్యాచ్‌లలో కూడా హెట్మెయర్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తాడని, సీటెల్ ఓర్కాస్‌ను ప్లేఆఫ్‌లకు తీసుకెళ్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక




## అఖండ 2 కోసం సర్ ప్రైజింగ్ యాక్టర్..!

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 సినిమా చేస్తున్నారు. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ అంచనాలతో వస్తుంది. అఖండ సినిమా బ్లాక్ బస్టర్ కాగా దానికి కొనసాగింపుగా అఖండ 2 వస్తుంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో గోపీ ఆచంట, రామ్ ఆచంట భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అఖండ 2 లో కాస్టింగ్ నందమూరి ఫ్యాన్స్ తో పాటుగా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ తో పాటు సంయుక్త మీనన్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక లేటెస్ట్ గా సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ లో బాలీవుడ్ నటిని తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సూపర్ హిట్ సినిమా భజరంగి భాయిజాన్ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్ హర్షాలి మల్హోత్రా అఖండ 2లో ఛాన్స్ అందుకుంది. సినిమాలో ఒక మంచి పాత్రలో ఆమె నటిస్తుందని తెలుస్తుంది. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ మేకర్స్ ప్రకటించారు. అఖండ 2 లో హర్షాలి జనని అనే పాత్రలో కనిపించనుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సల్మాన్ తో నటించిన ఆమె ఇప్పుడు అఖండ 2 లో నటించడం మూవీ లవర్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. అఖండ 2 సినిమా పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న సందర్భంగా హర్షాలికి ఇది కలిసి వచ్చే పాత్ర అవుతుందని చెప్పొచ్చు. బోయపాటి శ్రీను అఖండ 2 విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వట్లేదు. బాలయ్య బర్త్ డే నాడు రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ ఫిక్స్ చేశారు. బాలయ్య ఫ్యాన్స్ కి మరోసారి ఐ ఫీస్ట్ అందించేలా అఖండ 2 ఉంటుందని తెలుస్తుంది. ఇక అఖండ 2 కోసం థమన్ మరోసారి డ్యూటీ ఎక్కేశాడని తెలుస్తుంది. సినిమాలో తెర మీద సీన్స్ కి అతను ఇచ్చే బిజిఎం నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. అఖండ 2 కాస్టింగ్ విషయంలో ఆడియన్స్ ని సినిమాపై మరింత ఆసక్తి పెంచేలా చేస్తుంది. మరి సినిమాపై పెరుగుతున్న ఈ అంచనాలు చూస్తుంటే పాన్ ఇండియా లెవెల్ లో అఖండ 2 సంచలనాలు సృష్టించేలా ఉందని చెప్పొచ్చు.


## సూర్య తెలుగు సినిమా టైటిల్ ఇదే...!



తమిళ్‌తో పాటు తెలుగులో స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న హీరో సూర్య. తెలుగులో సుదీర్ఘ కాలంగా ఈయన సినిమాలు డబ్ అవుతూ వస్తున్నాయి. చాలా కాలం నుంచి ఒక తెలుగు సినిమాను చేయాలని భావిస్తున్నట్లు సూర్య చెబుతూ వచ్చాడు. ఎట్టకేలకు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నాగవంశీ నిర్మాణంలో సూర్య హీరోగా ఒక తెలుగు సినిమా రూపొందబోతోంది. లక్కీ భాస్కర్ సినిమాతో గత ఏడాది సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా సినిమా రూపొందబోతుంది. గత నెలలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయింది. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ సినిమా విడుదల కాబోతుంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు దర్శకుడు వెంకీ అట్లూరి చెబుతున్నాడు. లక్కీ భాస్కర్ వంటి సబ్జెక్ట్‌ను తీసుకుని, దాన్ని కమర్షియల్ గా హిట్ చేసిన ఘనత వెంకీ అట్లూరికి దక్కుతుంది. అందుకే ఆయన నుంచి రాబోతున్న సినిమా అనగానే అంచనాలు పెరుగుతున్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చాలా నమ్మకంగా చెబుతున్నారు. సినిమాను తెలుగుతో పాటు తమిళ్‌లో కూడా రూపొందించబోతున్నారు. ఇక అన్ని భాషల్లోనూ డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. అన్ని భాషలకు సరిపోయే విధంగా ఈ సినిమాకు విభిన్నమైన టైటిల్‌ను అనుకుంటున్నారు. తమిళ సినీ వర్గాలతో పాటు, టాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. లక్కీ భాస్కర్ అంటూ దుల్కర్ సల్మాన్ సినిమాకు టైటిల్ అనుకున్నప్పుడు చాలా మంది ఇదేం టైటిల్ అనుకున్నారు. కథకు తగ్గట్లుగా సినిమాకు టైటిల్‌ను పెట్టడంలో వెంకీ అట్లూరి చాలా ముందు ఉంటాడు. అందుకే ఆయన ఈ సినిమాకు విశ్వనాథన్ అండ్ సన్స్ టైటిల్ అనుకుంటున్నాడు అంటే కచ్చితంగా అందుకు తగ్గ మ్యాటర్ ఉండే ఉంటుంది. ఈ మధ్య కాలంలో వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా అంటే మంచి స్పందన వస్తుంది. ఈ సినిమా విషయంలోనూ అదే జరుగుతుంది. పైగా ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న కారణంగా కేవలం సౌత్‌లోనే కాకుండా మొత్తం నార్త్ ఇండియాలోనూ సినిమాకు మంచి స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి. విశ్వనాథన్ అండ్ సన్స్ టైటిల్ తో ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిన ఈ సినిమాలో సూర్యకు జోడీగా మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ్‌కు చెందిన ప్రముఖ నటీనటులతో పాటు, తెలుగు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నటీనటులు ఈ సినిమాలో కనిపించబోతున్నారు. కొన్ని సీన్స్‌ను రెండు భాషల్లోనూ వేరు వేరుగా చిత్రీకరణ చేసే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని కామెడీ సీన్స్ కోసం రెండు యూనిట్స్ షూట్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సూర్య తెలుగులో చేస్తున్న మొదటి సినిమా కనుక అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ మధ్య కాలంలో తమిళ హీరోలు తెలుగు లో చేస్తూ మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నారు. ధనుష్ సార్, కుబేర సినిమాలతో తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కనుక సూర్య సినిమాకు ముందస్తుగా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది.

## వెంటిలేటర్‌పై నటుడు ఫిష్ వెంకట్





సినీ నటుడు ఫిష్ వెంకట్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రెండు కిడ్నీలు పాడవడంతో గత వారంరోజులుగా వెంటిలేటర్పై వెంకట్కు ట్రీట్మెంట్ చేస్తున్నారు. వైద్య ఖర్చులకు సహాయం కోసం కుటుంబీకులు ఎదురుచూస్తున్నారు. తెలుగు ఇండస్ట్రీలోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన వెంకట్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు.




## మెగా విశ్వంభర కోసం హాలీవుడ్..!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్‌గా వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న 'విశ్వంభర' సినిమా వీఎఫ్ఎక్స్ ఆలస్యం కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. అనౌన్స్‌మెంట్ టీజర్‌కి నెగటివ్ టాక్ రావడంతో పాటు, వీఎఫ్ఎక్స్ విషయంలో మెగా ఫ్యాన్స్ సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. దాంతో విశ్వంభర సినిమా వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని మేకర్స్ భావించినట్లుగా తెలుస్తోంది. అందుకే విశ్వంభర సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్‌ను కాస్త ఎక్కువ బడ్జెట్ అయినా పర్వాలేదు కానీ అద్భుతంగా ఉండాలని ప్లాన్ చేశారు. అందుకే ఈ సినిమా కోసం హాలీవుడ్ సినిమాలకు వీఎఫ్ఎక్స్ వర్క్ చేసిన ప్రముఖ కంపెనీకి అప్పగించారని తెలుస్తోంది. సోషియో ఫాంటసీ మూవీ కనుక వీఎఫ్ఎక్స్ వర్క్ ఖచ్చితంగా ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సినిమాల్లో వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంటే కచ్చితంగా విడుదల సమయంలో విమర్శలు రావడం ఖాయం. అందుకే చిత్ర యూనిట్ సభ్యులు ఈ సినిమా వీఎఫ్ఎక్స్ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుని, సమయం ఎక్కువ తీసుకున్నా పర్వాలేదు అనుకుని హాలీవుడ్ సంస్థకు అప్పగించారని తెలుస్తోంది. అతి త్వరలోనే ఆ సంస్థ ఈ సినిమా వర్క్‌ను ముగించే అవకాశాలు ఉన్నాయి. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం వీఎఫ్ఎక్స్ వర్క్ ఫైనల్ ఔట్ పుట్ వచ్చిన తర్వాత మాత్రమే సినిమా విడుదల తేదీ గురించి అధికారిక ప్రకటన చేయాలని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాలో విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నాడు అంటున్నారు. బింబిసార వంటి విభిన్నమైన సోషియో ఫాంటసీ సినిమాను తెరకెక్కించిన దర్శకుడు వశిష్ట ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. పైగా చిరంజీవి సినిమా కావడంతో చాలా మంది ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. గత ఏడాది నుంచి ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విశ్వంభర సినిమా కథ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ లేదు. కానీ గతంలో వచ్చిన జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా రేంజ్‌లో ఈ సినిమా ఉంటుంది అని మెగా ఫ్యాన్స్‌కి మేకర్స్ హామీ ఇస్తున్నారు. ఈ సినిమాలో త్రిష కాకుండా పలువురు హీరోయిన్స్ కనిపించబోతున్నారు. వారు చిరంజీవికి చెల్లెలు పాత్రల్లో కనిపించే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డ్ గ్రహీత కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రత్యేకమైన ఐటెం సాంగ్ ఉంటుందని తెలుస్తోంది. ఆ ఐటెం సాంగ్‌లో బాలీవుడ్ నటి మౌని రాయ్ నటించే అవకాశాలు ఉన్నాయంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. విశ్వంభర సినిమా విడుదల విషయంలో నెలకొన్ని సందిగ్ధంను చిరంజీవి బర్త్‌డే సందర్భంగా క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే నెలలో విశ్వంభర సినిమా రిలీజ్ పై ఒక క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయని, 2026 సంక్రాంతికి అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి చేస్తున్న సినిమా రాబోతుందని మెగా కాంపౌండ్ నుంచి సమాచారం అందుతోంది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339